https://teluguislam.net


# జుహా లేక ఇష్రాఖ్ నమాజు

## (సూర్యుడు ఉదయించిన తరువాత నమాజు)

సూర్యుడు ఉదయించిన తరువాత ఆ సూర్యుడు నీడ ఒక ఈటకుపైగా ఎత్తుకు చేరినప్పటి నుండి సూర్యుడు నడినెత్తి మీద నుండి వాలే మధ్య సమయంలో చదివే నమాజును **జుహా నమాజు, లేక ఇష్రాఖ్ నమాజు, లేక అవ్వాబీన్ నమాజు** అంటారు.

చాలా మంది ప్రజలు **'సలాతుల్ అవ్వాబీన్'** విషయంలో అపార్థానికి లోనై ఉన్నారు. సాధారణంగా ప్రజలు మగ్రిబ్ నమాజు తరువాత ఆరు రకాతుల నఫిల్ నమాజ్ చేయటాన్ని **సలాతుల్ అవ్వాబీన్**గా భావిస్తారు. ఒక బలహీన (జయీఫ్) హదీసు కారణంగా ఈ ఆచారం వేలుగులోకి వచ్చింది.

ప్రమాణికమైన హదీసులో **జుహానమాజునే అవ్వాబీన్ నమాజు**గా పేర్కొనటం జరిగింది. కనుక **సలాతుల్ అవ్వాబీన్** పేరుతో ప్రత్యేక నమాజ్ ఏమీ లేదు.

హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ؓ కథనం ప్రకారం: కొంత మంది జుహా నమాజ్ చేస్తుండగా చూసి తాను ఇలా అన్నారు: ''జాగ్రత్త! ఈ నమాజును ఇప్పుడు కాకుండా వేరే సమయంలో చేయటం ఉత్తమం అన్న సంగతి వీరికి బాగా తెలుసు. నిస్సందేహంగా దైవప్రవక్తﷺ ఇలా ప్రవచించారు:(పాపాల నుండి) మరలేవారి (అవ్వాబీన్‌ల) నమాజు, ఎండ తీవ్రతకు గున్న ఒంటెల కాళ్ళు కాలినప్పుడు చేయబడుతుంది'' (ముస్లిం, హదీసు కిరణాలు:1144).

హజ్రత్ అబూ జర్ర్ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: ''మీలోని ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఉదయం తన ఒక్కొక్క కీలుకు బదులుగా సదఖా (దానం) ఇచ్చుకోవలసి ఉంటుంది. (అయితే)

https://teluguislam.net



ప్రతిసారి **‘సుబ్‌హానల్లాహ్’** అని పలకటం సదఖాగా పరిగణించబడుతుంది. ప్రతిసారి **‘అల్‌హమ్దు లిల్లాహ్’** అని అనటం కూడా సదఖయే. ప్రతిసారి **‘లా ఇలాహ ఇల్లాల్లాహ్’** అని అనటమూ సదఖాయే. ప్రతిసారి **‘అల్లాహు అక్బర్’** అని అనటం కూడా సదఖాయే. మంచిని గురించి ఆదేశించటం, చెడు నుండి ఆపటం కూడా సదఖాయే. ఎవరైనా వీటన్నిటికీ బదులుగా **జుహా వేళ రెండు రకాతుల నమాజ్** చేసినా సరిపోతుంది’’

(ముస్లిం, హదీసు కిరణాలు:1141).

మరియు సహీహ్ ముస్లిం ఆధారంగా జుహా నమాజు సంఖ్య 2,4,8, రకాతులుగా ప్రవక్త ముహమ్మద్ﷺ చదివినట్లు రూఢి అవుతుంది.